ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలి

పెద్దపల్లి, జూన్13: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిర్దిష్టమైన ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. రిటైర్మెంట్ ప్రణాళిక రూప కల్పన, బీమా ఉపయోగాలు, స్టాక్ మార్కెట్, మ్యుచువల్ ఫండ్స్ పెట్టుబడులు, ఆర్థిక అంశాల్లో మహిళల పాత్ర, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మనిషికి వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక ఉండాలన్నారు. ఆర్థికంగా పటిష్టతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. ఆదాయంలో కొంత భాగం భవిష్యత్తు అవసరాల కోసం దాచుకోవాలన్నారు. అనంతరం ఎల్ఐసీ, ఎస్‌బీఐ లైఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్స్, ఎస్‌బీఐ బ్యాంకు నుంచి వచ్చిన ఆర్థిక నిపుణులు వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలతో అధికలాభాలు

మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి

- జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, జూన్13: ఉద్యానవన పంటలతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దరాత్‌పల్లిలో తిరుమల ఆయిల్ కేమ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. జిల్లాలో 24వేల ఎకరాల్లో ఆయిల్‌పాం పంటను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో 300 ఎకరాల పంట సాగు చేశారన్నారు. ప్రస్తుతం 500 ఎకరాల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. పెద్దరాత్‌పల్లి శివారులో తిరుమల ఆయిల్ కేమ్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫాం ప్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారన్నారు. ఆయిల్ ఫాం పంట సాగు చేసే రైతులు విత్తనాల తయారీ, పంట ఎగుమతుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడవల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా విదేశీ శాస్త్రవేత్తలు డేవియర్ లకన్, నికోలన్ టర్నబుల్, సరూత్, శ్రీవిజయన్ ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వందేళ్ల క్రితమే ఇండోనేషియాలో ఆయిల్‌పాం పంట సాగైందని చెప్పారు. ఈ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించాలని సూచించారు. తిరుమల ఆయిల్ కంపెనీ ప్రతినిధి కేశుకళ్యాంకర్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ కోసం భూమి కొనుగోలు చేశామని, ఆగస్టులో సంబంధిత మంత్రులతో ఫ్యాక్టరీకి భూమి పూజ చేయనున్నట్లు వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జిల్లాలోని అన్ని మండలాలల్లో ఆయిల్‌పాం పంట సాగు చేసే రైతులు పాల్గొన్నారు.

జోరుగా గంజాయి దందా..

- మత్తుకు ఆకర్షితులవుతున్న యువత, విద్యార్థులు..
- జీవితాలు చిన్నాభిన్నం
- రహస్య ప్రాంతాల్లో కోడ్ భాషల ద్వారా జోరుగా విక్రయాలు
- మంథని పోలీసులకు పట్టుబడిన యువకులు

పట్టుబడ్డ గంజాయిని చూపుతున్న పోలీసులు(ఫైల్)

మంథని, జూన్ 13: మంథని నియోజకవర్గంలో గంజాయి దందా జోరుగా కొనసాగుతున్నది. కొంత మంది డబ్బు సంపాదనే ధ్యేయంగా యువత, విద్యార్థులను ఎంచుకొని వారిని మత్తులోకి దించుతూ నిండు జీవితాలను నాశనం చేస్తున్నారు. మద్యం మత్తులో జోగుతున్న యువత, విద్యార్థులు క్రమేపి గంజాయికి అలవాటు పడి బానిసలవుతున్నారు. గంజాయి మత్తులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మంథనిలో పలువురు రహస్య ప్రాంతాల్లో కోడ్ భాషల ద్వారా గంజాయి విక్రయిస్తున్నారు. దీంతో మంథనితో పాటు సమీప గ్రామాల యువత, విద్యార్థులు గంజాయి కొనుగోలు చేస్తూ మత్తులోకి జారుతున్నారు. పట్టణంలోని శ్రీపాదకాలనీ, బోయిని పేట, పోచమ్మవాడ, అంబేద్కర్ నగర్, నడివీధి, తమ్మచెరువు కట్ట, మందాట, పాత బస్టాండ్ ఏరియాలతో పాటు పలు గ్రామాలకు చెందిన యువకులు, పదో తరగతి విద్యార్థులు మొదలుకొని ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదివే విద్యార్థులు ఈ గంజాయి మత్తుకు ఆకర్షితులవుతున్నట్లు తెలుస్తున్నది. గంజాయికి చిన్న వయసులో ఉండే పిల్లలు కూడా అలవాటు అవుతున్న తీరు విస్మయానికి గురిచేస్తున్నది. మంథని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహస్యంగా పండిస్తున్న గంజాయితో పాటు మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి మంథనికి దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో సైతం మంథని నియోజవర్గంలోని మంథని, ముత్తారం, కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్ మండలాల్లోని పలు గ్రామాల్లో గంజాయి క్షేత్రాలపై పోలీసులు దాడి చేసి ధ్వంసం చేసిన సంఘటనలూ అనేకం ఉన్నాయి.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు

ఈ నెల 11న మంథని బస్ డిపో ఏరియాలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. మంథని పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఆర్టీసీ డిపో ఏరియాలో మహదేవపూర్ మండలం మద్దులపల్లికి చెందిన చకినారపు సంతోష్, మంథనిలోని సత్యసాయినగర్‌కు చెందిన పుల్ల ప్రశాంత్ ప్లాస్టిక్ బ్యాగ్‌తో అనుమానాస్పదంగా కనిపించగా వారిని చేజ్ చేసి పట్టుకున్నారు. వారి వద్ద 1.70 గ్రాముల గంజాయి సీజ్ చేసి జైలుకు సైతం పంపించారు. ఈ గంజాయిని మంథని ప్రాంతంలోని యువకులకు, విద్యార్థులకు విక్రయించేందుకు తీసుకు వచ్చినట్లు సమాచారం. అదే విధంగా ఈ నెల 6న మంథనికి చెందిన పలువురు మైనర్లు గంజాయి మత్తులో చిత్తవుతున్నట్లు పక్కా సమాచారం రాగా, పోలీసులు వారికి కౌన్సెలింగ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వలయంపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

గంజాయి విక్రయించినా..సేవించినా చర్యలు

గంజాయి విక్రయించినా.. సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మంథనిలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గంజాయికి అలవాటు పడ్డ యువకులు, మైనర్లకు విచారించి వారి ద్వారా విక్రేతల వివరాలు తెలుసుకుంటున్నాం. మంథని సర్కిల్ పరిధిలో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నారా అనే విషయాలపైనా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం. మహదేవపూర్, కాళేశ్వరంతో పాటు మహారాష్ట్ర నుంచి మంథనికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు మాకు కొంత సమాచారం ఉంది. మంథని పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. శ్రీపాదకాలనీ, పోచమ్మవాడ శివారు ప్రాంతాలతో పాటు పట్టణంలోని అన్ని చెరువుకట్టలపై ప్రత్యేకంగా పెట్రోలింగ్ చేస్తున్నాం. గంజాయి సప్లై చేసే వారిలో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం.

-వెంకటేశ్వర్లు, మంథని సీఐ

ప్రజా పరిపాలన దరఖాస్తుల సవరణ ప్రారంభం

మంథని, జూన్ 13: ప్రజా పరిపాలన దరఖాస్తుల సవరణ ప్రక్రియను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు.ప్రజా పరిపాలన దరఖాస్తుల్లో తప్పులు ఉండి, సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న వారికి ప్రభుత్వం సవరణ ప్రక్రియకు అనుమతిచ్చింది. ఇందులో భాగంగా మంథనిలోని మున్సిపల్ కార్యాలయంలో తొలి రోజు 125 మంది లబ్ధిదారులు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ వంటి ఆంశాలపై ప్రజా పరిపాలన సవరణ దరఖాస్తులు చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ గుట్టల మలికార్జునస్వామి తెలిపారు. కార్యాలయంలో లబ్ధిదారులు చేసుకున్న సవరణ దరఖాస్తులను సిబ్బందితో వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నామన్నారు.

సివిల్ సర్వీసెస్ గైడెన్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, జూన్ 13: సివిల్ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ కోసం ఈనెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డీ జనార్దన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు (ప్రిలిమ్స్ మెయిన్స్, ఇంటర్వ్యూ) ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాల్లోని ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొనారు. ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదని, అభ్యర్థులు జూన్ 30 వరకు http:// study circle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు, సూచనలు http:// studycircle.cgg.gov.in,http://twd. telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, వివరాలకు సెల్ 6281766534లో అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు సంప్రదించవచ్చనని సూచించారు.

ఏఎల్పీలో వసతులు కల్పించాలి

రామగిరి, జూన్ 13: సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో మౌలిక వసతులు కల్పించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆర్జీ-3 కార్యదర్శి కొమురయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఏపీఏ జీఎంను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఇతర నాయకులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అహ్మద్ పాషా, రమణారెడ్డి, కుమార్, వేణుగోపాల్, రవికుమార్, సుధాకర్, మనోహర్, తిరుపతి తదితరులున్నారు..

జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రావణ్‌కుమార్

శ్రావణ్‌కుమార్

పెద్దపల్లి, జూన్13: పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా పీ శ్రావణ్‌కుమార్ నియమితులయ్యారు.గురువారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

పద్మనాయక వెలమ సంఘం కార్యవర్గం

ముత్తారం, జూన్ 13: మండలంలోని ఓడేడ్‌లో పద్మనాయక వెలమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తీగల రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడిగా బిక్కినేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా అల్లాడి యాదగిరి రావు, సంయుక్త కార్యదర్శిగా అల్లాడి హరీశ్ రావు, కోశాధికారిగా అల్లాడి రామారావు ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభ్యున్నతికి కృషిచేస్తామని వారు తెలిపారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులపై సర్వే

ముత్తారం, జూన్ 13: కేశన్‌పల్లిలో మిషన్ భగీరథ పనులపై డీఎల్పీవో శంకరయ్య ఆధ్వర్యంలో సర్వే చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన భగీరథ నల్లా కనెక్షన్ల వివరాలు నమోదు చేసుకున్నారు. నల్లా కనెక్షన్, యజమాని ఫొటోలు సేకరించారు. ఎంపీవో వేణుమాధవ్, కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, జూన్ 13: మండలంలో చేపట్టిన మిషన్ భగీరథ సర్వేను ఎంపీవో సుదర్శన్ పరిశీలించారు. చీకురాయి, పాలితం గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు, నల్లాలపై సర్వే చేపట్టారు. అనంతరం గోపయ్యపల్లి తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు రాధ, గీతాంజలి, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

సుల్తానాబాద్ రూరల్, జూన్ 13: గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. బొంతకుంటపల్లిలో వైకుంఠధామం, సెగ్రిగేషన్‌షెడ్డు, పల్లెప్రకృతి వనం, నర్సరీలను సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీకి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఫయాజ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి అంజలి, కారొబార్ ఆసరి రమేశ్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై ప్రత్యేక పై దృష్టి సారించాలి

ముత్తారం, జూన్ 13: పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని మంథని డీఎల్పీవో శంకర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యదర్శులతో సమావేశమై మాట్లాడారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల న్నారు. డ్రైనేజీలను శుభ్రం చేయాలని సూచించారు. తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గ్రామాలలో మిషన భగీరథ కనెక్షన్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

రామగిరి, జూన్ 13: తహసీల్దార్ కార్యాలయం లోని రికార్డులను మంథని ఆర్డీవో హనుమ నాయక్ గురువారం పరిశీలించారు. ధరణి పోర్టల్‌లో ఎన్ని సమస్యలు పెండింగ్ ఉన్నాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో తాసీల్దార్ రామచంద్రరావు, సీనియర్ సహాయకులు పోనగంటి సంపత్, ఆర్ఐలు పొట్ట రాజబాబు, నిహారిక, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీడ్ దుకాణాల్లో తనిఖీలు

జూలపల్లి, జూన్ 13 : మండలంలోని విత్తన, పురుగుల మందుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. ఏవో ప్రత్యూష, ఎస్ఐ శ్రీధర్ ఆయా షాపుల్లోని రికార్డులు, రిజిష్టర్లు, నిల్వలు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు విస్మరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నర్సింగాపూర్‌లో అధికారుల విచారణ

ధర్మారం,జూన్13: నర్సింగాపూర్ గ్రామ సమైక్య సహాయకురాలు (వీవోఏ) గుండేటి నర్మదపై వచ్చిన ఆరోపణలపై గురువారం డీఆర్‌డీఏ అధికారులు విచారణ జరిపారు. గ్రామంలో 2013 నుంచి ఐకేపీ ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలులో వచ్చిన కమీషన్ డబ్బులు, ఇతర ఆర్థిక వ్యవహారాల్లో వీవోఏ అవతవకలకు పాల్పడ్డారని స్వశక్తి సంఘాల మహిళలు ఈ నెల 10న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్‌డీఏ ఏపీడీ జే రవి కుమార్,డీపీఎం తిరుపతి, సెర్ప్ ఏపీఎం దేవరకొండ తులసీమాత జీపీ కార్యాలయం ఆవరణలో విచారణ జరిపారు. అవతవకలు జరిగిన నేపథ్యంలో ఆమెను బాధ్యురాలిని చేస్తూ ఆమె స్థానంలో మరొకరిని నియమించాలని ఇది వరకే తామంతా తీర్మానం చేశామని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఆర్థిక వ్యవహారాల అవతవకలపై త్వరలో మళ్లీ ప్రత్యేకంగా విచారణ చేపట్టి లెక్కలపై తేల్చుతామని అధికారులు మహిళలకు హామీ ఇచ్చారు.

రేషన్ బియ్యం పట్టివేత

సుల్తానాబాద్ రూరల్, జూన్ 13: ఐతరాజ్‌పల్లిలోని పంటపొలాల్లో నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని సివిల్‌సప్లయ్ అధికారులు గురువారం పట్టకున్నారు. గ్రామానికి చెందిన రాజయ్య, మల్లయ్య 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామని, బాధ్యులపై 6ఏ కేసు నమోదు చేశామని తెలిపారు.

రేషన్ షాపు సీజ్...

గట్టెపల్లిలో షాపు నంబర్ 3614025 డీలర్ పూసాల శంకరయ్య షాపులో నిత్యావసర సరుకుల నిల్వల్లో 105 బస్తాలు 52.50 క్వింటాళ్లు తేడా రావడంతో షాపును సీజ్ చేసినట్లు తహసీల్దార్ మధూసూదన్‌రెడ్డి తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

పెద్దపల్లి టౌన్, జూన్ 13: బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని మత పెద్దలకు సూచించారు. ఇక్కడ సీఐ రాచూరి కృష్ణ, ఎస్ఐ-2 మల్లేశ్, మత పెద్దలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అర్ధ శతాబ్ది సమ్మేళనం

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 13: గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974-75బ్యాచ్ 8వ తరగతి విద్యార్థులు 50 ఏళ్లకు మళ్లీ కలుసున్నారు. మార్కండయకాలనీలోని ఫంక్షన్‌హాల్‌లో గురువారం అర్ధశతాబ్ది ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులు గోవర్ధన్, రాజ కొమురయ్యను సన్మానించారు. మ్యాజిక్ రాజా తన ప్రదర్శనలతో అలరించారు. ఇక్కడ బుద్ధవనం ప్రాజెక్టు మాజీ స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, పులి మోహన్, బాలకృష్ణ, పెండెం సారయ్య, ఆకుల శంకర్, మాజీ డీఎస్పీ రవీందర్, న్యాయవాది బల్మూరి అమరేందర్‌రావు, చంద్రశేఖర్, మాజీ మేయర్ జాలి రాజమణి, భీమ్‌సేన్, కుమార స్వామి, రాజ్‌కుమార్, నారాయణ, సాంబయ్య ఉన్నారు.

'కేశోరాం'లో నామినేషన్ల సందడి

పాలకుర్తి, జూన్ 13: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలకు నలుగురు అభ్యర్థులు గురువారం నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తం 803మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రధానకార్యదర్శి పదవికి నలుగురు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఆగని ఇంధన బాగోతం!

- పెట్రోలు లేక డంపింగ్ యార్డు వద్దే ఆగిన వాహనం
- ఘటనా స్థలానికి వెళ్లి నిలదీసిన మహిళా కార్పొరేటర్
- అధికార పార్టీ నాయకుల వాహనాలకు ఉచితంగా డీజిల్ పోస్తున్నారని ఆరోపణ
- విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్

డంప్ యార్డు వద్ద ఆగిన వాహనం వద్ద డ్రైవర్,మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత

కోల్‌సిటీ, జూన్ 13 : రామగుండం నగర పాలక సంస్థలో ఇంధన బాగోతం ఆగడం లేదు. అందుకు పరాకాష్టగా గురువారం మరో ఘటన చోటు చేసుకుంది. గోదావరి నది డంపింగ్ యార్డు వద్ద ఇంధనం లేక పారిశుధ్య వాహనం నిలిచిపోయింది. తమ డివిజన్‌కు చెందిన వాహనం చెత్త సేకరణకు ఎంతకూ రాకపోవడంతో విషయం తెలుసుకున్న మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అప్పటికప్పుడు డంప్‌యార్డు వద్దకు వెళ్లి వాకబు చేసింది. వాహనంలో ఇంధనం లేదని, అందుకే కదలడం కష్టమని డ్రైవర్ చెప్పడంతో విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఇంధన దందాపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లోని ఓ విభాగంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి ఇంధన సెక్షన్ అప్పగించడంతో కొన్ని రోజులుగా రూ.లక్షల ప్రజాధనం పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తాను 15 రోజుల కిందటే ఇదే విషయమై కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే గతంలో కంటే ఇప్పుడు ఖర్చులు తగ్గించామని సదరు అధికారిని వెనుకేసుకొచ్చారని, మరి గురువారం జరిగిన ఘటనకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే డీజిల్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, బల్దియాలో దాదాపు 90 వాహనాలు ఉన్నప్పటికీ కేవలం 40 వాహనాలు నడిపిస్తూ, ప్రతి వాహనంలో వారానికి 24 లీటర్లు పోస్తూ రికార్డులో 30 లీటర్లు పోసినట్లు లెక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. ఇందులో ఎవరెవరికి ముడుపులు అందుతున్నాయో తేలాలంటే విజిలెన్స్ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ అక్రమాలను అరికట్టాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I JUBARTHI GANGARAJ, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI GANGARAJU W/o. JUMBARTHI LAXMINARAYANA.
NTK-319915

CHANGE OF NAME

★I JUBARTHI NARSAIAH, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI NARSAIAH W/o. JUMBARTHI LAXMAIAH.
NTK-319917

CHANGE OF NAME

★I JUBARTHI LAXMINARAYANA, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI LAXMINARAYANA S/o. JUMBARTHI NARSAIAH.
NTK-319916

CHANGE OF NAME

★I MUSKU PAVANI @ KUNTA GANGALAXMI H.No. 8-26, GOLLAPALLY, JAGTIAL, TG Before Marriage KUNTA GANGALAXMI After Marriage changed my name as MUSKU PAVANI W/o. KARUNAKAR REDDY.
NTK-319914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, కాంపెల్లి తిరుపతి, S/o. కనకయ్య, Age: 38, occ: Business, H.No. 1-84/2, KANNALA, Mdl: PALAKURTHY, Dist: PEDDAPALLI, కన్నాల గ్రామము (కోడ్ నెంబరు 2008011) యందలి ఏ.సి. షీట్ కప్పు గల ఇల్లు నెంబరు 1-66/2, విస్తీర్ణము: 338.72 చదరపు గజములు, సరియు 283.21 చదరపు మీటర్లు గల స్థలములో (5) సంవత్సరము క్రితం నిర్మించబడిన 637.50 చదరపు అడుగుల ఏ.సి.షీట్ కప్పు గల ఇల్లు మరియు 40.00 చదరపు అడుగుల ఏ.సి.షీట్స్ నిర్మాణత గల ఇంటికి ప్లాను జతపరిచిన ప్రకారము హద్దులు, లోకల ఈ హద్దులు.
తూర్పు : రోడ్డు
పడమర : బుట్టి గీత గారి ఇల్లు
ఉత్తరం : కన్నం కిషోర్ గారి ఇల్లు
దక్షిణం : రోడ్డు
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.నావిలాలపల్లి.కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, సంకెనపల్లి @ సంకనపల్లి పవన్ కుమార్, S/o. లక్ష్మయ్య, Age: 30, occ: Business, H.No. 4-66/1, సుద్దాల గ్రామము, మండలము సుల్తానాబాద్, జిల్లా పెద్దపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్, జిల్లా పెద్దపల్లి మండలము సుల్తానాబాద్, రెవెన్యూ గ్రామము సుద్దాల గ్రామపంచాయతి సుద్దాల గ్రామకంఠం పరిధిలోని ఆర్.సి.సి పై కప్పులో నిర్మించబడిన ఇంటి నెం. 4-66/1, (అసెస్‌మెంట్ నెం. 561) మొత్తం విస్తీర్ణం 652.70 చదరపు గజములకు సరియగు చదరపు మీటర్లు 545.72 అగును దీనికి హద్దులు, లోకల ఈ హద్దులు.
తూర్పు : సంకనపల్లి ఓదెలు గారి ఖాళీస్థలము
పడమర : సంకనపల్లి మదన మోహన్ గారి ఖాళీస్థల